పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

• జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి

సిద్దిపేట అర్బన్, మార్చి 13: ఈనెల 18వ తేదీ నుంచి జరిగే టెన్త్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం సిద్దిపేట పట్టణంలోని మండల విద్యాధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 80 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 13,987 మంది జనరల్ విద్యార్థులు, 1,661 మంది ఒకేషనల్ విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే విద్యార్థులకు హాల్ టికెట్లు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచామని తెలిపారు. పరీక్షా కేంద్రంలోని ప్రతి ఒక్క అధికారి, సిబ్బంది తప్పకుండా ఐడీకార్డు ధరించి రావాలన్నారు. ఈ సంవత్సరం ఆరు పరీక్షలకు బదులు ఏడు పేపర్లుగా పరీక్ష నిర్వహించనున్నామని.. సైన్స్ సబ్జెక్ట్‌ను రెండు పరీక్షలుగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఫిజికల్ సైన్స్, బయోలజీ కల్ సైన్స్ పరీక్షలకు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 11 గంటల వరకు సమయం ఉంటుందని.. మిగతా పరీక్షలు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరుగనున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి ఏ ఒక్క సిబ్బందికి కూడా సెల్‌ఫోన్ అనుమతి లేదన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రానికి గంట ముందుగానే చేరుకొని ఎలాంటి ఒత్తిడి లేకుండా ఉత్సాహంగా పరీక్షలు రాయాలని ఆయన సూచించారు. టెన్త్ పరీక్షలు రాసే ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ఫీజుల విషయమై యాజమాన్యాలు ఇబ్బందులు పెడుతారన్న ఉద్దేశంతో హాల్‌టికెట్లను వెబ్‌సైట్‌లో పొందుపర్చినట్లు తెలిపారు. అలాంటి విద్యార్థులు ఎవరైనా ఉంటే నేరుగా వెబ్‌సైట్ నుంచి హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. విద్యాశాఖ ఏర్పాటు చేసిన http://www.bse.telangana.gov.in వెబ్‌సైట్ నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించారు. హాల్‌టికెట్‌పై ప్రధానోపాధ్యాయుడి సంతకం లేకున్నా పరీక్షకు అనుమతి ఉంటుందని డీఈఓ స్పష్టం చేశారు. సమావేశంలో సిద్దిపేట అర్బన్ మండల ఎంఈవో యాదవరెడ్డి, పరీక్షల నిర్వహణాధికారి లక్ష్మయ్య పాల్గొన్నారు.

గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేయాలి

• కలెక్టర్ మను చౌదరి

అక్కన్నపేట, మార్చి 13: జిల్లాలో పెండింగ్‌లో ఉన్న గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేయాలని కలెక్టర్ మనుచౌదరి అన్నారు. బుధవారం మండలంలోని గౌరవెల్లి ప్రాజెక్టును ఆయన ఇరిగేషన్ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టుకు సంబంధించిన డిజైన్ మ్యాపులను పరిశీలించారు. అనంతరం ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టు ఇప్పటికే సుమారు 95 శాతం పూర్తి కాగా, మిగతా పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా ప్రణాళికలు తయారు చేయాలన్నారు. కుడి, ఎడమ కాల్వల నిర్మాణాలు, అందుకు అవసరమయ్యే భూసేకరణ, ఇతరత్రా సమస్యలను గుర్తించి పరిష్కరించే విధంగా నివేదికలు తయారు చేసి తీసుకురావాలన్నారు. ప్రాజెక్టుపై ఉన్న ఎన్‌జీటీ కేసు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వానికి, ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్తానన్నారు. నిబంధనలు, చట్టం ప్రకారం ప్రాజెక్టును పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రాజెక్టుకు కావాల్సిన నిధులను విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఇందుకు నిధుల కొరత లేదన్నారు. కలెక్టర్ వెంట ఆర్డీవో బెన్‌షాలోమ్, తహసీల్దార్ సంజీవ్‌కుమార్, ప్రాజెక్ట్ ఇరిగేషన్ డీఈఈలు ప్రశాంత్, కరుణ శ్రీ, ఏఈ ఉన్నారు.

పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించిన కలెక్టర్

హుస్నాబాద్, మార్చి 13: హుస్నాబాద్ మండలం గాంధీనగర్‌లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను కలెక్టర్ మనుచౌదరి బుధవారం సందర్శించారు. కళాశాలలో వసతులు, తరగతి గదుల నిర్వహణ, ల్యాబ్‌లను పరిశీలించారు. కళాశాలకు ఇంకా కావాల్సిన పనులను ప్రిన్సిపాల్ సతీశ్‌కుమార్ కలెక్టర్‌కు వివరించారు. కళాశాలలో మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈయన వెంటన ఆర్డీవో బెన్ షాలోమ్ తదితరులు ఉన్నారు.



గౌరవెల్లి ప్రాజెక్ట్ డిజైన్ మ్యాపును పరిశీలిస్తున్న కలెక్టర్ మనుచౌదరి

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కలెక్టర్

హుస్నాబాద్, మార్చి 13: కోహెడ మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు కలెక్టర్ మనుచౌదరి బుధవారం శంకుస్థాపన చేశారు. కోహెడ మండల కేంద్రం నుంచి సిద్దిపేట రోడ్డు సముద్రాల క్రాస్‌రోడ్డు వరకు రూ.15కోట్లతో నిర్మించబోయే డబుల్ రోడ్డు నిర్మాణానికి మల్లన్నగుడి వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించి శంకుస్థాపన చేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో రూ.78లక్షలతో వివిధ గ్రామాల్లో చేయబోయే పనులకు కలెక్టర్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో బెన్‌షాలోమ్, ఎంపీపీ కొక్కుల కీర్తిసురేశ్, జడ్పీటీసీ శ్యామల, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఉచిత డీఎస్సీ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

సిద్దిపేట టౌన్, మార్చి 13: ఉచిత డీఎస్సీ శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఎస్సీ అభివృద్ధి జిల్లా శాఖ అధికారి కవిత, ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీకాంత్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు డీఈడీ, బీఎడ్ పూర్తి చేసి టెట్ ఉత్తీర్ణత సాధించిన ఎస్సీ అభ్యర్థులు మాత్రమే అర్హులన్నారు.ఈ నెల 12 నుంచి 26 వరకు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు రెండు నెలల పాటు ఉచిత రెసిడెన్షియల్‌తో కూడిన శిక్షణ ఉంటుందన్నారు.

రైస్‌మిల్లర్స్ తాత్కాలిక అధ్యక్షుడిగా లక్ష్మీనారాయణ

చేర్యాల, మార్చి 13: రైస్‌మిల్లర్స్ తాత్కాలిక అధ్యక్షుడిగా పాల లక్ష్మీనారాయణను బుధవారం ఏకగ్రీవంగా ఎనుకున్నారు. ఇంతకుముందు అధ్యక్షుడిగా ఉన్న నేతి నారాయణ దూమిట్ట రైస్‌మిల్ విషయంలో తన తోటి పార్టనర్స్ విషయంలో రైస్‌మిల్లర్స్ సంఘం నిబంధనలు పాటించనందున ఉపాధ్యక్షుడిగా ఉన్న పాల లక్ష్మీనారాయణను తాత్కాలిక అధ్యక్షుడిగా సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని మహిళ మృతి

వర్గల్, మార్చి 13: గుర్తుతెలియని వాహనం ఢీకొని మహిళ మృతిచెందింది. గౌరారం ఎస్సై శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం గజ్వేల్‌కు చెందిన నల్ల అండాలు(60) వర్గల్ మండలం సింగాయిపల్లిలో ఉంటూ గౌరారం రాజీవ్ రహదారిపై గల ఓ హోటల్‌లో రోజువారి కూలిగా పనిచేస్తుంది. బుధవారం సింగాయిపల్లి చౌరస్తా నుంచి హోటల్‌కు నడుచుకుంటూ వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టగా అక్కడికక్కడే మృతిచెందింది. మృతురాలి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

కడుపునొప్పి భరించలేక యువతి ఆత్మహత్య

హుస్నాబాద్, మార్చి 13: హుస్నాబాద్ పట్టణంలోని టీచర్స్ కాలనీకి చెందిన వడ్డెపల్లి శ్రీజ(22) అనే యువతి కడుపునొప్పి భరించలేక బుధవారం ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకొని ఆత్మహత్య చేసుకుంది. ఎస్సై తోట మహేశ్, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్‌లోని ఓ కళాశాలలో ఫార్మసీ చదువుతున్న శ్రీజ ఇటీవల ఇంటి వచ్చింది. బుధవారం బంగ్లా పైపోర్షన్‌లో ఒంటరిగా ఉన్న ఆమె ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకుంది. భరించలేక మెట్లు దిగుతూ కిందపడిపోయి అక్కడే మృతి చెందింది. వెంటనే స్థానిక దవాఖానకు తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. తండ్రి వెంకటరమణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పంచనామా అనంతరం పోస్టుమార్టం నిర్వహించారు. ఆత్మహత్యపై దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పాడె మోసిన మంత్రి పొన్నం ప్రభాకర్...

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, వేములవాడ రాజరాజేశ్వరస్వామి దేవస్థాన ఉత్సవ కమిటీ సభ్యుడు వడ్డెపల్లి వెంకటరమణ కూతురైన శ్రీజ మృతి వార్త తెలుసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ ఆతడి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం దవాఖానకు వెళ్లి శ్రీజ మృతదేహాన్ని పరిశీలించి వైద్యులతో మాట్లాడారు. పోస్టుమార్టం అనంతరం జరిగిన శ్రీజ శవయాత్రలో స్వయంగా పాడెమోసి తన సంతాపాన్ని తెలిపారు. అంత్యక్రియల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ రజితావెంకట్, వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, మాజీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య, నాయకులు బొలిశెట్టి శివయ్య, కేడం లింగమూర్తి, బంక చందు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

హైవే నిర్మాణ పనులకు సహకరించాలి

హుస్నాబాద్, మార్చి 13: ఎల్కతుర్తి నుంచి సిద్దిపేట వరకు జరుగుతున్న హైవే పనులు హుస్నాబాద్ పట్టణంలోనూ ప్రారంభమవుతున్నందున పట్టణ ప్రజలు సహకరించాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. బుధవారం నేషనల్ హైవేస్ ఈఎన్‌సీ గణపతిరెడ్డి, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పోతారం(ఎస్)నుంచి పట్టణంలోని మెయిన్‌రోడ్డు వరకు గల రహదారిని ఆయన పరిశీలించారు. భారీ వర్షాలుపడితే పోతారం(ఎస్) నుంచి పెద్దఎత్తున వర్షపు నీరు వచ్చి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా, మెయిన్‌రోడ్డు మొత్తం వరదతో ముంచెత్తుతున్నందున వరదనీరు రాకుండా రోడ్డు నిర్మాణం జరగాలని ఈఎన్‌సీని మంత్రి కోరారు. అందుకు తగినట్లుగా డ్రైనేజీలు, రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఈఎన్‌సీకి మంత్రి ఆదేశించారు. హైవే నిర్మాణం వల్ల వరదకు అడ్డుకట్ట వేయడంతో పాటు రోడ్డు వెడల్పు అయి సౌకర్యవంతంగా ఉండే అవకాశం ఉన్నందున పట్టణ ప్రజలు సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.

హుస్నాబాద్‌లో ఈఎన్‌సీతో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

దశల వారీగా అభివృద్ధి పనులు చేపడుతాం

• మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

పనులను ప్రారంభిస్తున్న కొమ్మూరి

చేర్యాల, మార్చి 13 : మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో దశల వారీగా అభివృద్ధి పనులు చేపడుతామని మాజీ ఎమ్మెల్యే, డీసీసీ జనగామ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు కేసీఆర్ కాలనీలో బుధవారం ఆయన రూ.కోటి60లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాలనీ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన చేర్యాల మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధికి అన్నివర్గాల ప్రజలు కలిసి రావాలని కోరారు. కార్యక్రమంలో కేసీఆర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వంగపల్లి వెంకటేశం, ప్రధాన కార్యదర్శి ఆరెళ్ల వీరమల్లయ్యగౌడ్, కమిటీ, కాలనీ సభ్యులు, పట్టణ అధ్యక్షుడు మంచాల చిరంజీవులు, కౌన్సిలర్ ఆడెపు నరేందర్, మల్లన్న ఆలయ కమిటీ సభ్యుడు అల్లం శ్రీనివాస్, పీఏసీఎస్ డైరెక్టర్ కొమ్ము రవి, నాయకులు పుర్మ ఆగంరెడ్డి, ఆడెపు చంద్రయ్య, పాల లక్ష్మీనారాయణ, అంబాల శ్రీనివాస్, తుమ్మలపల్లి సంజీవులు, దాసరి శ్రీకాంత్, కాటం శ్రీనివాస్, ముస్త్యాల యాదగిరి, బందెల మహిపాల్‌రెడ్డి, అంబాల రాము గౌడ్, నీలం సన్నీ, ఎండీ.ఖజా పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉండాలి

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), మార్చి 13: విద్యార్థులు కష్టపడి విద్యను అభ్యసించి ఉన్నత స్థానాల్లో ఉండాలని హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ వ్యవస్థాపకుడు ఎద్దని ప్రసాద్ అన్నారు. అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని జంగపల్లి జడ్పీ పాఠశాలలో బుధవారం పదో తరగతి విద్యార్థులకు ఆయన పరీక్షల సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల అభ్యున్నతికి తమవంతు కృషిచేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర్, సాగి రెడ్డి, వెంకటేశ్, రవి, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 'మొల్ల' జయంతి

సిద్దిపేట టౌన్, మార్చి 13: మహిళల్లో అభ్యుదయ భావాన్ని నింపిన ఏకైక కవయిత్రి మొల్లమాంబా అని కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు ధరిపల్లి శ్రీను అన్నారు. మొల్లమాంబా జయంతి వేడుకలు సిద్దిపేటలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రామచంద్రం, రవీందర్, భూమయ్య, రమేశ్, నాగరాజు, రాజు, లింగం పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

సిద్దిపేట టౌన్, మార్చి 13: మద్యం తాగి వాహనాలను నడుపవద్దని సిద్దిపేట ట్రాఫిక్ సీఐ రామకృష్ణ సూచించారు. ట్రాఫిక్ సర్కిల్ పరిధిలో మద్యం తాగి వాహనాలను నడిపిన 70 మందికి బుధవారం పోలీస్‌స్టేషన్ ఆవరణలో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనాలు నడిపే సమయంలో విధిగా హెల్మెట్ ధరించాలని.. తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్‌లు, వాహనదారులు పాల్గొన్నారు.

వాహదారులకు జరిమానా

మద్యం తాగి వాహనాలు నడిపిన వాహనదారులకు సిద్దిపేట న్యాయస్థానం జరిమానా విధిస్తూ బుధవారం తీర్పు ఇచ్చింది. ట్రాఫిక్ సీఐ రామకృష్ణ వివరాల ప్రకారం.. పట్టణంలోని నర్సాపురం,ఎంపీడీవో చౌరస్తాలో సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేపట్టామన్నారు. సందర్భంగా మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 11 మంది పట్టుబడ్డారన్నారు. ఈ మేరకు న్యాయమూర్తి శ్రావణీయాదవ్ ముందు హాజరుపర్చగా వాహనదారులకు రూ. 5,400 జరిమానా విధించారని చెప్పారు.

అధికారులు ప్రొటోకాల్ పాటించరా..

• మర్కూక్ మండల సభ

మాట్లాడుతున్న ఎంపీపీ పాండుగౌడ్

మర్కూక్, మార్చి 13: అధికారిక కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులను పిలువకుండా అధికారులు ప్రొటోకాల్ పాటించడం లేదని ఎంపీపీ పాండుగౌడ్, జడ్పీటీసీ మంగమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రంలోని ఎస్సీ ఫంక్షన్ హాల్‌లో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. మండలంలోని ఆయాశాఖల అధికారులు నివేదికలను చదివి వినిపించారు. అనంతరం ఎంపీపీ పాండుగౌడ్ మాట్లాడుతూ ప్రత్యేకాధికారులు సమస్యలపై దృష్టి సారించాలన్నారు. ఆటంకం లేకుండా గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. 'మన ఊరు-మనబడి' పథకం కింద సకాలంలో చేసిన పనులకు నిధులు విడుదలయ్యేలా చూడాలని కోరారు. సమాచారం ఇవ్వకుండా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తున్నారని సభ్యులు ఆవేదన వ్యక్తంచేశారు. సమావేశంలో వైస్ ఎంపీపీ బాల్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కృష్ణయాదవ్, ధనలక్ష్మి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సామరస్యంగా మాట్లాడాలి

శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న సీపీ అనురాధ

సిద్దిపేట అర్బన్, మార్చి 13: మహిళలు పోలీస్ స్టేషన్‌కు వస్తే వారితో సామరస్యంగా మాట్లాడాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ బి.అనురాధ అన్నారు. బుధవారం సిద్దిపేట పోలీస్ కమిషనరేట్‌లో స్వార్డ్ స్వచ్ఛంద సంస్థ, స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్, సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ సమన్వయ సహకారంతో జిల్లాలోని బ్లూకోల్ట్స్, పెట్రోకార్ పోలీస్ అధికారులకు, సిబ్బంది జెండర్ సెన్సిటైజేషన్ పై జరిగిన ఒకరోజు శిక్షణలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. మన ఇంట్లో తల్లితో ఎలా ప్రవర్తిస్తామో.. పోలీస్ స్టేషన్‌కు వచ్చే మహిళా బాధితులతో అలాగే ప్రవర్తించాలన్నారు. ఆగ, మగ అని తేడా లేకుండా సమస్యను పరిష్కరించడం చాలా ముఖ్యమన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే మహిళల వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లో అడగవద్దన్నారు. కార్యక్రమంలో స్వార్ట్ స్వచ్ఛంద సంస్థ సీఈవో శివ కుమారి, స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ కౌన్సిలర్ వసంత, స్వార్డ్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాలను సందర్శించిన సీపీ

జిల్లా కేంద్రంలోని ఇంటర్ పరీక్షా కేంద్రాలను సిద్దిపేట పోలీస్ కమిషనర్ బి.అనురాధ సందర్శించి పర్యవేక్షించారు. కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి మానిటర్ చేయాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా ఉన్న పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. కేంద్రం నుంచి 500 మీటర్ల వరకు ఐదుగురి కంటే ఎక్కువ మంది గుమిగూడవద్దని సూచించారు. పరీక్షలు జరిగే సమయంలో పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సీపీ సూచించారు.

సమాన హక్కులు కల్పించాలి



సమావేశంలో మాట్లాడుతున్న విరాహత్ అలీ

కొండపాక(కుకునూరుపల్లి), మార్చి 13: ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రాజకీయంగా సమాన హక్కులు కల్పించాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ అధ్యక్షుడు విరాహత్ అలీ అన్నారు. బుధవారం తొలి విడత పూలే-అంబేద్కర్ వారసుల చైతన్య రథయాత్రను కుకునూరుపల్లి మండలంలోని మంగోల్‌లో జెండా ఊపి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండు కులాలు దేశాన్ని ఏలుతున్నాయన్నారు. ఇప్పటికైనా బహుజనులంతా ఐక్యతతో వారి హక్కుల కోసం పోరాడితేనే న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో గజ్వేల్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు ఎన్నెల్లి సురేందర్, మాజీ సర్పంచ్ పుల్లోజు కిరణ్‌చారి, మాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ మన్నే కృపానందం, కుకునూరుపల్లి మండల అధ్యక్షుడు దేవి నర్సింహులు పాల్గొన్నారు.

విరాళం అందిస్తున్న లక్ష్మణరావు

అన్నప్రసాద వితరణశాలకు రూ.1,00,116 విరాళం

చేర్యాల, మార్చి 13 : కొమురవెల్లి మల్లికార్జునస్వామి అన్నప్రసాద వితరణశాలకు హనుమకొండకు చెందిన పెంచాల లక్ష్మణ రావు అనే భక్తుడు రూ.1,00,116 విరాళం అందజేశారు. బుధవారం భక్తుడు అందజేసిన విరాళాన్ని ఆలయవర్గాలు స్వామి వారి ఖజానాలో జమచేయడంతో ఆయనకు రసీదును అందజేశారు. కార్యక్రమంలో ఆలయ పునరుద్ధరణ కమిటీ సభ్యుడు లింగంపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

వర్గల్, మార్చి 13: విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలని దాత, ప్రముఖ నాయకుడు సల్మాన్‌హుస్సేన్ అన్నారు. మండలంలోని తున్కిఖల్సా ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం ఆయన ఉచితంగా జామెట్రీకిట్స్, పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్‌కుమార్, హెచ్ఎం శ్రీలక్ష్మి, నాయకులు శ్యామ్, ఆంజనేయులు, సాయిగౌడ్, భాస్కర్ పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో రాణించాలి

సిద్దిపేట టౌన్, మార్చి 13: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ డాక్టర్ లక్ష్మి అన్నారు. సిద్దిపేట లయన్స్ భవన్‌లో బుధవారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రపంచంలో మహిళా శక్తి గొప్పదన్నారు. అనంతరం వివిధ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన మహిళలను సత్కరించారు. కార్యక్రమంలో అమర్నాథ్‌రావు, గంప రమేశ్, రాధాకృష్ణ, రమేశ్, శేఖర్, నారాయణ, సత్యం, సురేశ్‌కుమార్, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జోజి తదితరులు పాల్గొన్నారు.

హుండీ ఆదాయం రూ.2.24లక్షలు

హుస్నాబాద్, మార్చి 13: హుస్నాబాద్‌లోని రేణుకా ఎల్లమ్మ దేవాలయం హుండీ ఆదాయం రూ.2,24,549లు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి కిషన్‌రావు తెలిపారు. బుధవారం దేవాదాయ, ధర్మాదాయశాఖ పరిశీలకుడు రంగారావు ఆధ్వర్యంలో ఆలయ సిబ్బంది, భక్తులతో కలిసి హుండీ లెక్కింపు నిర్వహించినట్లు చెప్పారు. సెప్టెంబర్ 20వ తేదీ నుంచి నేటి వరకు భక్తులు వేసిన హుండీ ఆదాయాన్ని లెక్కించామన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ లక్ష్మీనారాయణగౌడ్, ధర్మకర్తలు, స్థానిక మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

హుండీ లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది

గుర్రాలగొందిలో 'పోషణ్ పక్వాడ'

పోషణ్ ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు

నారాయణరావుపేట, మార్చి 13: మండలంలోని గుర్రాలగొందిలో పోషణ్ అభియాన్‌లో భాగంగా బుధవారం పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. పోషకాహార లోపం, ఎత్తు, బరువు వంటి పలు అంశాలపై వివరించారు. ఐదుగురు గర్భవతులకు శ్రీమంతం, చిన్నపిల్లలకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన, హ్యాండ్ వాష్ వంటి కార్యక్రమాలు నిర్వహించి పోషణ్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సీడీపీవో రమాదేవి, డీడబ్ల్యూవో సావిత్రి, డీఎంహెచ్‌వో కాశీనాథ్, డీపీవో దేవకీదేవి పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై దృష్టి సాధించాలి: ఎంపీపీ

ములుగు, మార్చి 13: ప్రజా సమస్యలపై అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సాధించాలని ఎంపీపీ లావణ్యాఅంజన్‌గౌడ్ అన్నారు. బుధవారం ములుగులో మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసి ప్రజా సమస్యలపై చర్చించి ప్రణాళికలు రూపొందించారు. ఆమె మాట్లాడుతూ... అధికారులు ప్రజలకు, ప్రభుత్వానికి నడుమ వారధిగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అవసరమైన నివేదికలను వెంటనే రూపొందించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జడ్పీకోఆప్షన్ సభ్యుడు సలీం, వైస్ ఎంపీపీ దేవేందర్‌రెడ్డి, ఎంపీడీవో నర్సింగరావు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

నివేదిక చదివి వినిపిస్తున్న ఏఈ చక్రధర్

PUBLIC NOTICE

The public in general are here by informed that Smt. Edla Shanthavva Wife of Laxmirajam, Resident of H.No. 9-51, Yellareddypet Village and Mandal, Dist: Karimnagar has approached my client bank/finance and release of loan and offered her property of House bearing No. 18-4-87/a situated in SY No. 1913 area measuring 193.50 Sq.Yds situated at Old GP: Prashanth Nagar, Now merged in Siddipet Municipality, Dist: Siddipet and the same was bounded by **East:** Road 18 Feets, **West:** B. Dubbarajam Open Place, **North:** Sara Sudarshanam Open Place, **South:**Sundaraiah Open Place acquired through Registered sale Deed D.No. 3997/2011 SRO Siddipet and further informed that its Original link **Registered Sale Deed Vide D.No. 2254/1984 SRO Siddipet** pertaining to above property was lost. Hence the general Public are informed to submit objections/claims if any within (7) days of this publication to me, for sanction and release of loan in respect of the above property in favour of Smt. Edla Shanthavva and mortgaging the same in favour of my client bank/Finance. If no objections are received within the above stipulated time, it shall be deemed that there are no objections and my client will proceed further, Later no objections will be entertained.

Sd/- PINNA RAMULU
Advocate & Notary
H.No. 9-4-3, Near Court, Siddipet
Cell No. 9849321422

కార్పొరేషన్ల ఏర్పాటుపై హర్షం

కొమురవెల్లిలో హర్షం వ్యక్తం చేస్తున్న ఆర్యవైశ్యులు

సిద్దిపేట టౌన్, మార్చి 13: లింగాయత్ కార్పొరేషన్ ఏర్పాటుతో వీరశైవ లింగాయత్ బలిజ సమాజానికి మేలు జరుగుతుందని కాంగ్రెస్ సీనియర్ నేత శివప్ప